



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 23 జూన్ 2025 పేజీలు 03


## రక్తదానం... మహాదానం

**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**
మార్వాడి యువ మంచు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ వారి సహకారంతో ఆదివారం బెల్లంపల్లి మహేశ్వరి భవన్లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ



సందర్భంగా రక్తదానం శిబిరం నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని అన్ని దానాలలో కెల్ల రక్తదానం గొప్పదనం అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 52 మంది రక్తదానం చేశారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బ్లడ్ క్యాంప్ ఇంచార్జ్ లు అభినవ సంతోష్ కుమార్, సురభి శరత్ కుమార్, బ్లడ్ బ్యాంక్ సీనియర్ సూపర్వైజర్ మాధవి, పిఆర్ఓ రాజేష్, టెక్నీషియన్ రాజ్ కుమార్, ఏఎన్ఎం రజిత, మార్వాడి యువ మంచు బ్లడ్ క్యాంప్స్ చైర్మన్ అఖిల్ జవర్ బ్లడ్ క్యాంప్స్ కన్వీనర్ రాజేందర్, లహోటి యువ మంచు అధ్యక్షులు కృష్ణ కాంత్ సోనీ, ఆర్యవైశ్య యువన సంఘం అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, కార్యదర్శి బాల సంతోష్, కోశాధికారులు బాల ప్రశాంత్, నల్మాస్ సంతోష్ తో పాటు ఆర్యవైశ్య సంఘం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### యువత మత్తు పదార్థాలకు
## దూరంగా ఉండాలి

**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**
మత్తు పదార్థాలు వాటి దుష్పరిణామాలపై పోలీసులు అవగాహన కార్యక్రమానికి శ్రీకరం చుట్టారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆదివారం రోజున బెల్లంపల్లి లంబడి తండా గ్రామంలోని టీఎస్ఆర్జేసీ బాలుర పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఎవరూ మత్తు పదార్థాలను తీసుకోవడం చేయకూడదని, జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు సేకరించడం, రవాణా చేయడం, అమ్మడం కానీ చేయకూడదని హెచ్చరించారు. విద్యార్థులు తమకు సంబంధించిన బంధువులు, స్నేహితులు ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేలా చూడాలని ఉద్బోధించారు. అలానే ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మడం సరఫరా చేయడం, పండించినా వారి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురజాల ఎస్సై రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.




# రైతు పంట పెట్టుబడి సహాయానికి బాసటగా రైతు భరోసా పథకం

**-శనివారం నాటికీ 246.86 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ**
**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**
వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం అక్షరాల 246 కోట్ల 86 లక్షల 8 వందల 90 రూపాయల (246,86,00,890) రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,82,896 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను



పెంచడం ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట పనుల ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## అడవి పందులతో రైతులకు నష్టం

**బేల, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్ :**
బేల మండలంలోని మానియర్ పూర్,ఖోగ్దూర్ శివారంలో దాదాపుగా 200 ఎకరాల్లో సొయా,కంది,పంటలను అడవి పందులు తినడంతోపాటు వాటి సంచారంతో పంట నాశనం అయిందని రైతుల



ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేస్తుంటాయని,నోటి భాగంతో భూమిని లోతుగా తవ్వుతూ మొక్కవేళ్లను పెకిలించి తీవ్ర నష్టం చేస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్ట పడి పంటలను పండిద్దామనుకుంటే ఆదిలోనే అడవి పందుల బెడద మూలంగా తీవ్ర నష్టపోవాల్సి వస్తుందని,విత్తనాలు వేసేటప్పుడు రైతులకు అడవి పందుల వల్ల ఇలా నష్టం జరిగితే, పంటలు చేతికొచ్చే సమయంలో పెన్ గంగా నది వరదల మూలంగా పంటలు మునిగి నష్టాల నష్టల పాలవుతున్నామని అన్నారు. అడవి పందుల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు అటవీ శాఖ అధికారులు సర్వే చేసి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

### కుమ్రం భీం విగ్రహాంకు లక్ష రూపాయల విరాళం
## అందించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**సిరికొండ,ఇంద్రవెల్లి జూన్ 22 సూర్య మేజర్ న్యూస్**
ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఎదురుగా



త్వరలో ఏర్పాటు చేయనున్న ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం విగ్రహాంకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సార్మేడీలు, నిర్వహణ కమిటీ సభ్యులకు, తనవంతు సహాయంగా 1లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. విగ్రహం ఏర్పాటు చేసే ఆవరణలో పూల మొక్కలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సార్మేడిలు మెస్రం వెంకటరావు (కేస్లాపూర్), మెస్రం దుర్గు(గిన్నెర), దేవుషావ్ నర్సాపూర్ (బి),నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మెస్రం దేవురావు, కార్యదర్శి కోట్నాక్ బారికరావు,సభ్యులు మెస్రం ఆనంద్ రావు, కాత్లే ప్రభాతరావు, కోట్నాక్ కోసేరావు, తదితరులు ఉన్నారు.

### అరైతు భరోసాలో 1 లక్షా 46 వేల 808 మంది రైతుల
## ఖాతాలలో నగదు జమ
**-జిల్లా వ్యవసాయ అధికారి కల్పన**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 48 వేల 890 మంది రైతులకు సంబంధించిన 189 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

### ఫ్యాన్ ఊడిపడి రెండు రోజుల పాప తలకు గాయం..రిమ్స్‌కు తరలింపు

**గుడిహత్నూర్: జూన్ 23 మేజర్ సూర్య న్యూస్:** రెండు రోజుల పాప పై ఫ్యాన్ ఊడిపడి తలపై గాయమైన సంఘటన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించింది. వివరాలకు వెళితే గత రెండు రోజుల క్రితం కొద్దుగుడా గ్రామానికి చెందిన పాయల్ అనే మహిళలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి ఆడబిడ్డ కు జన్మనిచ్చింది. ఆదివారం ఉదయం వార్డులోని సిలింగ్ ఫ్యాన్ ఊడిపడి చిన్న పాప తలకు గాయం కావడంతో ఆసుపత్రి సిబ్బంది వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు.




సూర్య
www.suryaa.com
సోమవారం 23 జూన్ 2025

# అంగరంగ వైభవంగా నల్ల పోచమ్మ బోనాలు

**జన్నారం,జూన్ 22,సూర్య మేజర్ న్యూస్ :** జన్నారంలో ఆదివారం నల్ల పోచమ్మ బోనాల పండుగను మండల మహేంద్రులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రం నుంచి శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం ఆలయం ఆవరణలో గల నల్ల పోచమ్మ ఆలయం వరకు డప్పుల చప్పుల్లతో బోనాలను నెత్తిన పెట్టుకొని వెళ్లారు. బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ముక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యాలను సమర్పించుకున్నారు. తమ కుటుంబాలను చల్లగా చూడమ్మా అంటూ పోచమ్మను



వేడుకున్నట్లు మేదర మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి భూమయ్య స్వామి మంత్రాలు చదివి అందరినీ ఆశీర్వదించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో మహేంద్రులంతా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు ఎంఆర్ నర్సింగ్ రావు, చిలువేరి నర్సయ్య, కోడి జుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య, పర్ల కనకయ్య, చిలువేరి సుధీర్ కుమార్, పర్ల శంకర్, పోతు సురేష్, సంధ కృష్ణ, పిల్లి సుశీల, సంద గోపాల్, సూరినేని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం...
### - ఈనెల చివరి వారంలో నోటిఫికేషన్ ?
### - రిజర్వేషన్లపై ఉత్కంఠ !

**బేల, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఈ నెల చివరి వారం లేదా జూలైలో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో గ్రామాలలో ఎన్నికల వాతావరణం కనబడబోతుంది. పాత వారితో పాటు కొత్తగా యువకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపెడుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే పోటీలో ఉండే అభ్యర్థులు ప్రజలను మచ్చిక చేసుకుంటూ వారికి అవసరమైన పనులు చేసి పెడుతున్నారు. ఈ నెల చివరి వారం లేదా జులై మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తారనే సమాచారంతో పోటీలో ఉండే అభ్యర్థులు ఎన్నికల సమరానికి సై అంటున్నారు. దీంతో గ్రామాలలో ఎన్నికల వాతావరణం వేడి ఎక్కబోతుంది.

### మైనర్ అమ్మాయిని బెదిరించి నగ్న వీడియో కాల్

# చేయించిన మైనర్ బాలుడు

### - వీడియో కాల్ రికార్డ్ చేసి ఎనిమిది మంది మిత్రులతో పంచుకున్న మైనర్ నిండుతుడు - ఎనిమిది మందిపై ఫోక్సో కేసు నమోదు - 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు - వారిలో ఇద్దరు మైనర్

**గుడిహత్నూర్: జూన్ 23 మేజర్ సూర్య న్యూస్:** ఓ మైనర్ అమ్మాయితో చిన్ననాటి నుండి స్నేహం పేరుతో దగ్గరై ఆమెకు సెల్ ఫోన్ లో చాటింగ్ చేసి చివరికి ఆమెని బెదిరించి నగ్న వీడియో కాల్ చేయించి ఆ వీడియో కాల్ ను తన మిత్రులకు పంపించి రాక్షస ఆనందం పొందాడు ఓ మైనర్ బాలుడు. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఓ మైనర్ బాలుడు, మైనర్ బాలికతో స్నేహం పెంచి ఆమెతో సెల్ ఫోన్‌లో చాటింగ్ చేశాడు. మైనర్ అమ్మాయితో చేసిన చాటింగ్ ను అమ్మాయి తల్లిదండ్రులకు బయటి ప్రజలకు తెలుపుతానని బెదిరించి అమ్మాయితో నగ్న వీడియో కాల్ చేయించాడు. అంతటితో ఆగకుండా దాన్ని రికార్డ్ చేసి తన ఎనిమిది మంది మిత్రులకు పంపించాడు. అది చూసిన వారు ఆ అమ్మాయిని లైంగికంగా మరియు మానసికంగా వేధించడంతో మైనర్ బాలిక ఆదిలాబాద్ షి టీం ను ఆశ్రయించింది. షీ టీం సహాయంతో ఇచ్చోడ సిఐ బండారి రాజు ఆధ్వర్యంలో సజ్జన్వార్ వంశీ, పవర్ తరుణ్, సాబ్లే బాలవంత్ సింగ్,గుండలావార్ వరుణ్,కరాడ్ సుధీర్,ముర్కుటే విట్టల్ మరియు ఇద్దరు మైనర్ నిందితులను అందుపులోకి తిసుకొని బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో ఎనిమిది మంది నిందితులపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. అదిలాబాద్ షి టీం ఎల్లవేళలా మహిళలకు అండగా ఉంటుందని మహిళలు భయపడకుండా ఎలాంటి అత్యవసర సమయంలోనైనా షిటీం అదిలాబాద్ 8712659953కు కాల్ చేయాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలు చేసే పనులను గమనిస్తూ వారిపై శ్రద్ధ చూపాలని కాజల్ సింగ్ అన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దాం

### - ఏఐఎస్ఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్.

**బెల్లంపల్లి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:** అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక బెల్లంపల్లి పట్టణంలోని ఏఐఎస్ఎ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి వారం రోజులు కావస్తున్న తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బట్టలు పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయారన్నారు. మరియు పాఠశాలల్లో కళాశాలలో మరుగుదొడ్లు టాయిలెట్లు, మంచినీటి వసతి, ఫ్యాన్లు,ట్యూబ్ లు, ఫర్నిచర్ సదుపాయాలు కల్పించలేకపోయారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యా ప్రారంభిస్తున్నాం అని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటలు కేవలం నీటి మీది రాతలుగానే మిగిలాయి తప్ప ఆచరణకు నోచుకోలేక పోతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి మెరుగైన విద్యను అందించవలసిన పాలకులు ప్రభుత్వ విద్యను నీరుగార్చుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చుతూ, మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారమయం చేసి, వ్యాపారం చేస్తున్న



విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లెక్చరర్లు లేకపోయినా కనీసం వారి విద్యా అర్హతలు కూడా విద్యాధికారులు తెలుసుకోకుండా ప్రైవేట్ విద్యా వ్యాపారానికి రెడ్ కార్పేట్ వేసి సహకరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్య అంగడి సరుకుగా మారిందన్నారు. సేవా దృక్పథంతో ఉండవలసిన విద్య నేడు వ్యాపార దృక్పథంతో కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో ఇష్టారాజ్యంగా టై, బెల్టు, షూస్, డ్రెస్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, అడ్మిషన్ ఫీజులని, డొనేషన్స్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, బస్ ఫీజులు, స్లిప్ టెస్ట్ ఫీజులు, టెస్టులకు పేపర్ ఖర్చులు, కర్ క్యూలం ఫీజలు, ఆటవస్తువులకని, ఫుడ్ ఫీజ్, బెడ్ ఫీజ్ అని ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల ఫీజుల పేర్లు చెప్పి పిల్లల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారన్నారు. పిల్లల ఫీజులు చెల్లించుకోవడం కోసం భూములు, ఆస్తులు అమ్ముకొని, ఫైనాన్సుల్లో అప్పులు తీసుకొని చెల్లిస్తున్నారన్నారు. ఈ విధంగా పిల్లల తల్లిదండ్రులను అప్పుల పాలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు. ఇవన్నీ తెలిసిన విద్యాధికారులు, ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉంది అన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ రంగంలో విద్యను సెక్షన్ల వారిగా, స్పార్క్ బ్యాచిలని, స్పెషల్ బ్యాచిలని ఇలా విభజించి బోధన చేస్తున్నారు. ఇప్పటికే విద్య మొత్తం పేద, మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. కాబట్టి అందరికీ విద్య అందాలంటే పోరాటం ఒకటే మార్గమని పిలుపునిచ్చారు. అందరికీ సమాన విద్య అవకాశాలు అందాలన్నారు. దాని కోసమై పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు బలోపేతం చేయాలని, విద్యార్థులతో మమేకమై విద్యార్థి లోకాన్ని చైతన్యం చేసి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించాలన్నారు. దానికి పోరాటం ఒక్కటే ఏకైక మార్గమని పిలుపునిచ్చారు. అందుకే విద్యార్థులను పోరుమార్గం పట్టించాలన్నారు. ప్రభుత్వం విద్యాధికారుల మెడలు వంచి విద్యారంగ సమస్యలు పరిష్కరించుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం, విద్యా ప్రవేటికరణను, కార్పొరేటికరణను, కాషాయికరణను, వ్యాపారీకరణను పూర్తిగా వ్యతిరేకిద్దాం, పోరాటాలు నిర్వహిద్దాం, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం,కామన్ ఫీజు విధానానికై, కామన్ విద్యావిధానానికై, గుర్తింపు లేనటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలి, విద్యారంగా సమస్యల పరిష్కారం కై రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరుబాట పడదాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాజు, అన్నమయ్య, ప్రశాంత్ క్రాంతి, శేఖర్, ఆదిత్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనులకు నిత్యవసన సరుకుల పంపిణీ

**మంచిర్యాల(కాసిపేట) సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని పాత తిరుమలాపూర్ ఆదివాసీ గిరిజన గ్రామంలో ఆదివాసీ కుటుంబీలకు భూపలపల్లికి చెందిన గాజుల అర్చిత అనే యువతి జన్మదిన వేడుకల సంధర్భంగా నెలకు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించారు. దీంతో పాటు ముత్యంపల్లిలో పలువురు వృద్ధులకు నిత్యవసర సరుకులు అందించారు. మొత్తం 18 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల కోసం వృధా ఖర్చు చేయకుండా అదే ఖర్చుతో తన వంతుగా పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలకు సహాయం అందించినట్లు ఆర్చిత తెలిపారు. ఆనంతరం ఆదివాసీలు అర్చితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు పెంద్రం హన్మంతు, గాజుల అరుణ్ కుమార్, పేరాల మహేశ్, గాజుల మహేశ్, పాముల దినేశ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## జొన్న పంట అమ్మిన వారికి విడతల వారిగా జమ

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లా జొన్న పంట ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మిన రైతులకి ఇప్పటి వరకు ప్రభుత్వము నుంచి మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయము ద్వారా రూ. 80.00కోట్లు విడతలగా జిల్లా కార్యాలయము మార్క్ ఫెడ్ ఆదిలాబాద్‌కు విడదల అయిన విధముగా జొన్న పంట రైతులకి నేరుగా ఆర్.టి.జి.యెస్./నేఫ్ట్ ద్వారా కొనుగోలు తేదీ 05.05.25 వరకు విడతల వారీగా రూ,,60.00కోట్లు 6036రైతులకి జమ చేయడము జరిగింది. మిగిలిన 20.00కోట్లు కూడా తేదీ.23.06.25 నాడు కొనుగోలు తేదీ.07.05.25 వరకు విడుదల చేయడము జరుగును. అదేవిదముగా జిల్లాకు రావలసిన మిగితా చెల్లింపులు రూ,, 108.00కోట్లు కూడా ఇదేవిదముగా విడతల వారీగా మిగిలిన రైతులకి విడుదల చేయడము జరుగుతుందని మార్క్ ఫెడ్ బ్యాంక్ మేనేజర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జి ఓ నంబర్ 49 ను రద్దు చేయాలి – మాజీ ఎంపీ బాబురావు

**కాగజ్నగర్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

టైగర్ కంజర్వేషన్ పేరుతో ఆదివాసీలు సాగుచేస్తున్న భూముల నుండి, వారు నివసిస్తున్న ప్రాంతాలనుండి దూరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జి ఓ 49 తీసుకొచ్చాయని, జి ఓ 49 టైగర్ కారిడర్‌ను రద్దు చేయాలనీ, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని, పోడు పట్టాలకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) రాష్ట్ర అధ్యక్షులు మాజీ భద్రాచలం ఎంపీ మిడియం బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఎదుట టిఎజిఎస్ ఆధ్వర్యంలో జి ఓ నంబర్ 49 పత్రాలను దగ్ధం చేసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టైగర్ కంజర్వేషన్ కోసం ఎలాంటి గ్రామ సభలు జరుపకుండా, షెడ్యూల్ ప్రాంతం రాజ్యాంగ హక్కులను సైతం గౌరవించకుండా 300 పైగా గ్రామాలను ఖాళీ చేసేందుకు వారిని భూముల నుండి వెళ్లగొట్టేందుకే ఈ జీవో అని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ దారిలోనే ఆదివాసీలను అడవులనుండి వెళ్లగొట్టే విధానం అమలు చేస్తుందని విమర్శించారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం షెడ్యూల్ ప్రాంతాల్లోని గ్రామ సభ పేసా షెడ్యూల్ హక్కులను కాలరాసి ఆ అటవీ లోని ఖనిజ సంపదలను పెట్టుబడి దారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు విధానం తీసుకొచ్చింది. అందులో భాగంగా ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం లోని హస్‌దే అటవీ ప్రాంతం లోని 4 లక్షల ఎకరాలను ఆదాని నికి అప్పజెప్పింది. దేశంలో అటవీ ప్రాంతం లోని ఆదివాసీలను అక్కడి నుండి వెళ్లగొట్టి టైగర్ కారిడార్‌ల పేరుతో భూములను తీసుకొంటుంది. దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో గతంలో కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలను భూ నిర్వసితులను చేసి వారికి ఎలాంటి పరిహారం చెల్లించకుండా వారి కుటుంబాలను రోడ్డు మీదికి లాగరాని ఆరోపించారు. అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు వస్తే కేవలం 4 లక్షల ఎకరాల మాత్రమే పట్టాలు ఇచ్చింది ఇంకా 8 లక్షల ఎకరాల భూమి సాగు చేస్తున్న పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్న దాని జాడ




లేదని తిరిగి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయించడం దుర్మార్గం అని తక్షణమే సాగులో ఉన్న పోడు సాగుదారులకి హక్కు పత్రాలు ఇవ్వాలని వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఉప సంహారించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సౌకర్యాలు కల్పించి ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, ల్యాబ్ టెక్నీషన్, నర్సుల పోస్టులను భర్తీ చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రవికుమార్, ఎర్మ పున్నం, కె. శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆత్రం తనుష్, ఆత్రం కిష్టన్న, తొడసం శంబు, ఉయిక విష్ణు, వృత్తి దారుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ పైళ్ల ఆశయ్య, నాయకులు అశోక్, రాజన్న, దర్శనాల మల్లేష్, సంకె రవి, కుష్ణ రాజన్న, లంకా రాఘవులు, ముంజం ఆనంద్ కుమార్, నైతం రాజు, కొట్నాక్ సక్కు తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని మొక్కులు

**మామడ, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

మామడ మండలం కోరటికల్లో గ్రామ దేవతలకు గ్రామస్థులు గోదావరి పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక



పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముత్తు పదార్థాలతో భవిష్యత్తుకు పెనుముప్పు

**సారంగాపూర్,జూన్ 23,సూర్య మేజర్ న్యూస్:**

గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించడం వలన వ్యసనంగా మారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని సారంగాపూర్ ఎస్సై




శ్రీకాంత్ అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మండలంలోని స్వర్ణ గ్రామంలో మత్తు పదార్థాల నివారణ కొరకు గ్రామస్తులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## పంచాయతీరాజ్ సంఘటన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ – ఆడే గజేందర్

**నేరడి గొండ జూన్ 22 సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడియో గజేందర్ ఆదివారం నాడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆడే గజేందర్ పాల్గొన్నారు




హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడారు. నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బూత్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, సిరికొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్, నాయకులు పోతన్న, గజ్జల అశోక్, మొగులాన తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**శ్రీరాంపూర్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఓపెన్ కాస్ట్ లో రోజు వారి కార్మికులు మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ తెలిపినారు. "శ్రీరాంపూర్ పోలీస్ ఆధ్వర్యంలో నేరాలు చేయవద్దు, భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అనే నినాదంతో



ఏర్పాటు చేసిన కార్మికులకు అవగాహన కార్యక్రమంలో కార్మికులకు గంజాయి మత్తుపదార్థాలకు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గంజాయికి, నేరాలకి నో చెప్పేద్దాం అని మంచి




ఆరోగ్యం, మంచి అలవాట్లు, మంచి నడవడికతో భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలని కార్మికులకి సూచించారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల నివారణపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాలను నిరోధించడానికి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని, వీటి రవాణాలో ఎంతటి వారున్నా ఉపేక్షించమన్నారు. ప్రధానంగా యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా సరైన నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను సక్రమమైన మార్గంలో ముందుకు వెళ్లాలన్నారు. చిన్న పొరపాటు వల్ల జీవితకాలం నాశనమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, ఓపెన్ కాస్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ట్రాఫిక్ బూత్ ను సైతం వదల్లేదు

మందమర్రి, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:

అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలతో ఏకంగా పోలీసులకు చెందిన ట్రాఫిక్ బూత్ నే మూసివేయడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రయాణికులతో, వాహనాల రద్దీతో బిజిగా ఉండే మందమర్రి పట్టణంలోని జయ శంకర్ బస్టాండ్ లో ట్రాఫిక్ పోలీసుల కోసం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బూత్ ను యదేచ్ఛగా ఫ్లెక్సీలతో మూసి వేశారు. ట్రాఫిక్ ను నియంత్రించే పోలీసులకు ఎండ, వాన నుండి ఉపశమనం కోసం, ప్రయాణికులకు సూచనలు ఇవ్వడానికి, హెల్మెట్‌లు, ఇతర సామగ్రిని భద్రపరచడానికి జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులకు



చిన్నపాటి షెల్టర్లు ఏర్పాటు చేశారు. పోలీసులకు సంబంధిన ట్రాఫిక్ బూతుకు ఫ్లెక్సీలు కట్టడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై పోలీసులు కూడా చేసి చూడనట్లు వ్యవహరించడం పట్ల స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పట్టణంలో ఇష్టా రీతిలో అనుమతుల్లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పట్టణంలో పోటా పోటీగా వెలుస్తున్న ఫ్లెక్సీల హోరుతో ప్రజలు బేజారు అవుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వీచే గాలి దుమారానికి ఫ్లెక్సీ హోర్డింగులు ప్రయాణిస్తున్న వారిపై పడి అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం సంభవించక ముందే సంబంధిత అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## న్యూ లక్ష్మీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరీ రావు

**నిర్మల్ జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల డాక్టర్స్ లైన్ లో నూతన శ్రీ లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు ఆదివారం ప్రారంభించారు. యాజమానులు శిరీష్, శ్రవణ్, నాగేందర్ మరియు మిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీహరి రావు మాట్లాడుతూ ఆస్పత్రి యాజమాన్యం సేవా దృక్పథంతో సేవలందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమగా పలకరించాలని వారి సమస్యలను తెలుసుకొని సేవలందించాలన్నారు. వైద్యో నారాయణి హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు. ఇందులో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్,ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి,ఏనుగు లింగారెడ్డి(ఎక్స్.ఏ ఎం సి), బొల్లోజి నర్సయ్య ,లక్మ సతీష్ ,అడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వార్డులలో సి సి టి వి కెమెరాలు అమర్చుకోవాలి

– శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్

**శ్రీరాంపూర్, జూన్ 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో పలుచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ వేణు చందర్ ఆదివారం ప్రారంభించారు. ఎస్ఆర్పి ఓసి ఎక్స్, ఎస్ఆర్పి 3 మైన్ ముందు ఏరియాలో 04 సిసి టీవీ కెమెరాలను ప్రారంభించి, మిగతా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని వార్డుల ప్రజలు కూడా సీసీ టీవీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సీసీ కెమెరాలు పెట్టుకోవడం వలన మన సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు, త్వరితగతిన దోశులను గుర్తించడానికి వీలవుతుందని, సీసీ కెమెరాల ద్వారా కాలనీలో జరుగుతున్న చిన్న చిన్న గొడవలు, ప్రమాదాలను ఖచ్చితముగా కనిపెట్టడానికి అవకాశం ఉంటుందని, సీసీ కెమెరాలు పనిచేయడం ద్వారా మనకు చాలా వరకు నేరాలు తగ్గుతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి యొక్క వార్డ్ కాలనీ ఎంట్రెన్స్, ఎక్సిట్ ప్రదేశాలలో కెమెరాలు అమర్చుకోవడం వల్ల కాలనీ ఏరియా మొత్తం నిఘా పర్యవేక్షణలో ఉండటం జరుగుతుందని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

